31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
బుధవారం 19 నవంబర్ 2025 పేజీలు : 8

## అనుమతులు లేని వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

◆జిల్లా ఎస్పీకి మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి లేఖ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 18 :** అనుమతులు లేని వడ్డీ వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి మంగళవారం జగిత్యాల జిల్లా ఎస్పీకి లేఖ రాశారు. జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏలాంటి అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం కొనసాగిస్తూ అధిక వడ్డీలు వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాల్లో చిరువ్యాపారులు, హెూటళ్ల నిర్వహకులు, ఆటో డ్రైవర్లు తమ వ్యాపారాల నిర్వహణకు వడ్డీ వ్యాపారులను ఆశ్రయించి తీసుకున్న అప్పులకు అధిక వడ్డీలు చెల్లించలేక చితికి పోతున్నారని, 5 నుండి 10 శాతం వరకు వడ్డీలు వసూలు చేస్తున్నారని, సకాలంలో వడ్డీలు చెల్లించని వారిని మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారని, బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్న సంఘటనలు అధిక వడ్డీ వ్యాపారుల ధన దాహానికి అద్దం పడుతుందని, జిల్లాలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ఫైనాన్స్, చిట్ఫంట్ల నిర్వహకులపై, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని లేఖలో పేర్కొన్నారు.

### ప్రజల్లో చైతన్యం కోసం

## పోలీసుల కళా ప్రదర్శనలు



◆గ్రామీణ ప్రాంతాలలో విస్తృత కార్యక్రమాలతో సామాజిక అంశాల పై అవగాహన
◆సత్ఫలితాలిస్తున్న అవగాహన కార్యక్రమాలు
◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 18 :** జగిత్యాల జిల్లా ప్రజల్లో సామాజిక అంశాల పై చైతన్యం పెంపొందించేందుకు పోలీసులు నిరంతరం వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నారని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2016 నుండి జగిత్యాల పోలీస్ కళా బృందం జిల్లా వ్యాప్తంగా ప్రజలకు చేరువవుతూ, మానవ విలువలు, అభివృద్ధి, మూఢ విశ్వాసాల, మత్తు వ్యసన నిర్మూలన, చట్టాలపై అవగాహన, సైబర్ భద్రత, మహిళా భద్రత, ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై పాటలు -నృత్యాల రూపంలో ప్రభావవంతమైన సందేశాలను అందించడం జరుగుతుందన్నారు. పోలీస్

2లో

### ఇందిరమ్మ రాజ్యంలోనే

## నిరుపేదల సొంతింటి కల సాకారం

◆అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం
◆రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 18 :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకంతో నిరుపేదలకు సొంతింటి కల సాకారం అవుతుందని, అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ల్యాగల మర్రి గ్రామంలోని కుందేల లక్ష్మి భర్త రాజుకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు మంజూరు కాగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకోని నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మంగళహం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందని, అర్హులైన నిరు పేదలందరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరయ్యేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణంలో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి బిల్లులు పొందాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులు గ్రామాల్లో ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి నిర్మాణ పనులు ప్రారంభించాలని తెలిపారు. గృహప్రవేశం చేసుకుంటున్న కుందేల లక్ష్మి కుటుంబానికి శు భాకాంక్షలు తెలిపారు. వీరిలాగే గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ వచ్చిన వారందరూ త్వరగా నిర్మాణ పనులు ప్రారంభిచాలని సూచించారు. లేనియెడల ఇతర అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం ద్వారా ప్రెటెట్ ప్రాజెక్టు లో భాగంగా మంజూరైనా కుందేలు లక్ష్మి ఇందిరమ్మ ఇల్లును సకాలంలో పూర్తి చేసినందుకు అభినందనలు తెలిపారు. వీరిని ఆదర్శంగా తీసుకొని ప్రొసీడింగ్స్ తీసుకున్న బబ్ధిదారుల నిర్మాణం పనులు పూర్తి చేసి త్వరగా గృహప్రవేశాలు చేసుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ భాస్కర్, అధికారులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లోనే

## రైతులు వరి ధాన్యం విక్రయించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి .సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 18 :** రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అన్నారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్, అంతర్గాం, తాటిపల్లి, చల్ గల్ (ఏఎంసీ), మోరపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం స్వీకరణ పరిస్థితిని, తూకం విధానాన్ని, 17 శాతం తేమ శాతం నిర్వహణను, కేంద్రాల వద్ద వసతులను సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, వేగంగా కొనుగోలు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు

2లో

### అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు రామానుజన్

## మ్యాథ్స్ ఒలంపియాడ్ తుది దశకు ఎంపిక



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18 :** గణిత శాస్త్రం ద్వారా విద్యార్థులకు చాలా పలు విషయాల పట్ల అవగాహన పెరుగుతుందని ఈ శాస్త్రంలో పట్టు సాధించే విధంగా కృషి చేయాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాల చెందినటువంటి విద్యార్థులు రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ తుది దశకు ఎంపికైన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభి నందన సభకు వారు ముఖ్య అతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రంలోని విషయాలను చాలా సమగ్రంగా సముచితంగా తెలపాలని మరియు వివిధ స్థాయిలలో నిర్వహిం చబడేటు వంటి పరీక్షలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందిం చడంతో పాటు విజయం సాధించే దిశగా ప్రోత్సాహం అందిస్తున్నామని వారు చెప్పారు. శ్రీనివాస రామానుజన్ గారు భారతదేశ గణిత శాస్త్రానికి చేసిన కృషి చాలా విశిష్టమైనదని మరియు చారిత్రాత్మకమైనదని తెలుపుతూ విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయటానికి వివిధ స్థాయిలో నిర్వ హించినటువంటి పోటీ పరీక్షలలో ఘన విజయం వైపు పయనిస్తూ మార్గదర్శకం గా నిలుస్తున్నామని హర్షం వ్యక్తం చేస్తూ ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో శ్రీనివాస్ మ్యాథ్స్ ఒలంపి యాడ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ప్రాథమిక దశలో

2లో

## మద్యం దుకాణాలను వేరే చోటుకు తరలించాలని మంత్రికి వినతి



**చురకలు విలేఖరి,పెగడపల్లి నవంబర్ 18 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో పశు వైద్య కేంద్రం ఎదురుగా ఉన్న రెండు పద్యం దుకాణాలను వేరే చోటుకు మార్చాలని మంత్రి లక్ష్మణ్ కుమార్‌కు మహిళలు విన్నవించారు. మద్యం దుకాణాల చుట్టుపక్కల ఇళ్లలో నివసిస్తున్న మహిళలు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రిఅడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు మంగళవారం పెగడపల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద మొరపెట్టుకున్నారు. కేడిసిసి బ్యాంకు నుండి పోలీస్ స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రోడ్డులో పశు వైద్య కేంద్రం ఎదురుగా రెండు మద్యం దుకాణాలు ఉండటంతో తమకు అనేక రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని,వేరే ప్రాంతానికి మద్యం దుకాణాలను మార్చాలని పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన మహిళలు మంత్రిని కోరారు. వేరే ప్రాంతానికి మద్యం దుకాణాలను మార్చాలని జిల్లా కలెక్టర్ కు ఇదివరకే వినతిపత్రం ఇచ్చామని ఈ సందర్భంగా మంత్రికి మహిళలు తెలిపారు.

## కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు వరి ధాన్యం విక్రయించాలి

**మొదటి పేజీ తరువాయి...**చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, కేటాయించిన క్లస్టర్ అధికారులు రైతులకు అవసరమైన సేవలు, తాగునీరు, బరువు యంత్రాల నిర్వహణ, ధాన్యం కొనుగోలు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు డిఆర్డిఓ రఘువదన్, డిఎస్ఓ జితేందర్ రెడ్డి, డిసిఓ మనోజ్ కుమార్, డిఎం జితేందర్ ప్రసాద్, మండల తహసిల్దార్ మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులు రామానుజన్ మ్యాథ్స్ ఒలంపియాడ్ తుది దశకు ఎంపిక

**మొదటి పేజీ తరువాయి...**పాఠశాలకు చెందినటువంటి పలువురు విద్యార్థులు ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుని ద్వితీయ దశకు ఎంపికైనారని అని చెప్పారు.ప్రథమ స్థానం పొందిన విద్యార్థులు బి.శ్రీక్షిత, 3వ తరగతి, జె. యశ్వంత్ రెడ్డి, 4వ తరగతి, జి. శ్రీయాన్ రెడ్డి & పి.సాద్విని, 5వ తరగతి, ఏ.రీతిక 6వ తరగతి, జి. సహాంస్, 7వ తరగతి , ఎన్ సహార్ష్, 8వ తరగతి, ఏం శ్రేయాన్ కార్తీక్, 9వ తరగత విభసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేస్తూ మరియు ఇతర విద్యార్థులు కూడా రెండవ దశకు ఎంపికైన అని సంతోషం వ్యక్తం చేశారు మరియు విజేతలందరికీ పుష్పగుచ్ఛాలను అందజేసి తుది దశలోనూ కీర్తి పతాకాన్ని ఎగురవేయాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజల్లో చైతన్యం కోసం పోలీసుల కళా ప్రదర్శనలు



**మొదటి పేజీ తరువాయి...**కళా బృందం ద్వారా గడిచిన 10 నెలల కాలంలో 150 అవగాహన సదస్సులు నిర్వహించామని, గ్రామీణ ప్రాంతాల్లో పాటల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించే కార్యక్రమాల్లో పోలీసు కళ బృందం ముందుంటోందన్నారు.గ్రామాలు,మండలాలు,జిల్లా కేంద్రాల్లో ప్రతిరోజూ నిర్వహించే అవగాహన కార్యక్రమాల్లో పోలీస్ కళా బృందం తమ ప్రదర్శనల ద్వారా ప్రజల్లోనుంచి సందేశాలు చేరవేస్తూ మంచి స్పందనను పొందుతున్నారు.ఈ విస్తృత అవగాహన కార్యక్రమాల ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆలోచనా విధానంలో,సామాజిక వ్యవహారాల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది అని మూఢ విశ్వాసాలు తగ్గుముఖం పడుతున్నాయని ఎస్పీ తెలిపారు.

# మహిళా పోలీసులకు ప్రత్యేక మానసిక ధృడత్వ శిక్షణ

**చురకలు ప్రతినిధి కరీంనగర్, నవంబర్ 18 :** పోలీసు శాఖలో విధులు నిర్వహించే వారికి శారీరక ధృడత్వంతో పాటు మానసిక ధృడత్వం కూడా అవసరమని, “మనల్ని మనం రక్షించుకునే స్థితిలో ఉన్నప్పుడే ప్రజలను సమర్థవంతంగా రక్షించగలం” అని కరీంనగర్ పోలీసు కమీషనరేట్ (సీపీ) గౌష్ ఆలం ఉద్ఘాటించారు.ఈ నినాదానికి అనుగుణంగానే, కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలో సుమారు 100 మంది మహిళా పోలీసులకు (షీ టీమ్స్ సభ్యులతో సహా) రెండు దశల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సీపీ తెలిపారు. క్షేత్ర స్థాయిలో ఎదురయ్యే కఠినమైన విధుల్లో ఒత్తిడిని అధిగమించేందుకు మరియు పోలీసుల




కు మానసిక ధృడత్వాన్ని పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన వివరించారు.

**మానసిక ఒత్తిడి అధిగమనంపై శిక్షణ:**

ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా, మంగళవారంనాడు (తేదీ: 18-11-2025) ప్రముఖ మనస్తత్వవేత్త అయిన అడ్డిగ శ్రీనివాస్ మహిళా కానిస్టేబుళ్లకు మానసిక ఒత్తిడిని జయించే అంశాలపై ప్రత్యేక శిక్షణ అందించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఏదైనా ఒక విషయాన్ని అవసరానికి మించి ఆలోచించడం, మన చేతుల్లో లేని అంశాల గురించి ఆందోళన చెందడం, జరిగిపోయిన విషయాన్ని పదే పదే తలచుకోవడం వంటి కారణాల వల్ల మానసిక ఒత్తిడికి గురవుతామని తెలిపారు.అయితే,ఈ ఒత్తిడిని అధిగమించడానికి కింది మార్గాలను పాటించాలని ఆయన సూచించారు.అవసరానికి మించి ఆలోచించకుండా ఉండటం.మన నియంత్రణలో లేని విషయాల గురించి ఆలోచించకపోవడం.జరిగిపోయిన దానిని వాస్తవంగా గ్రహించి, మానసికంగా అంగీకరించడం.ప్రస్తుతం చేస్తున్న పనిపై దృష్టి కేంద్రీకరించడం. ఈ మార్గాల ద్వారా మానసిక ఒత్తిడిని సమర్థవంతంగా జయించవచ్చని శ్రీనివాస్ వివరించారు

# చొల్లేటి కిషన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తాం

### -గోలి రంగారెడ్డి,నిరంజన్ రెడ్డి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 18 :** ఇటీవల మృతి చెందిన ఎస్సారెస్పీ ఎల్ఎండి ప్రాజెక్టు కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ చొల్లేటి కిషన్ రెడ్డి ఆశయ సాధన కోసం నిరంతరం కృషి ఆయన బంధువులు, హుజురాబాద్ మండలం పోతిరెడ్డి పేట గ్రామ నేతలు గోలి నిరంజన్ రెడ్డి, గోలి రంగారెడ్డి తెలిపారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ.. కిషన్ రెడ్డి మృతి గ్రామానికి రైతులకు తీరని లోటని అన్నారు.ఆయన తన ఆధ్వర్యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశారని,గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని అన్నారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని, ఆయన ఆత్మ శాంతి కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ముఖ్యంగా కాకతీయ కాలువల అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల



అభివృద్ధికి సిసి రోడ్ల నిర్మాణానికి ఆయన కృషి చేశారని తెలిపారు. ఆయన వల్లే తమ గ్రామానికి గుర్తింపు వచ్చిందన్నారు. రాజకీయంగా అందరికీ ఆయన అజాతశత్రువుగా నిలిచారని ప్రశంసించారు. అప్పటి ఎమ్మెల్యేలు కేతిరి సాయిరెడ్డి, కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు, ఇనుగాల పెద్దిరెడ్డి లతోపాటు కేతిరి సుదర్శన్ రెడ్డి లతో పని చేశారని, ప్రస్తుత ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తో కూడా కలిసి పని చేశారని గుర్తు చేశారు. అందరి వద్ద ఎలాంటి మచ్చ లేకుండా పనిచేశారని అన్నారు. అందుకే ఆయన అంతిమయాత్రకు, పెద్దకర్మ కార్యక్రమానికి వేలాదిగా ప్రజలు తరలివచ్చారని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి ఆశయ సాధన కోసం తాము నిరంతరం కృషి చేస్తామని, ఎందుకు గ్రామస్తులు కూడా సహకరిస్తారని అన్నారు. కిషన్ రెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ తమ అండగా ఉంటామన్నారు.

## బాలుర ఎస్సీ వసతి గృహంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి సహపంక్తి భోజనం...రాత్రి బస



### -విద్యార్థులందరికీ బ్లాంకెట్లు,నోటు బుక్కులు,క్రికెట్ కిట్లు అందజేత

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18 :** రాంనగర్ లోని కళాశాల ఎస్సీ వసతి గృహంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేసి అక్కడే విద్యార్థులతో కలిసి రాత్రి బస చేశారు.విద్యార్థులందరికీ 150 రగ్గులు(బ్లాంకెట్లు) మరియు నోటు బుక్కులు,క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా, వైద్యానికి తగిన ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని మెస్ చార్జీలు పెంచడం జరిగిందని అన్నారు.చలి తీవ్రత దృష్ట్యా విద్యార్థులందరికి 150 బ్లాంకెట్లు వాటితో పాటు 600నోటు బుక్కులు, క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు.అనంతరం విద్యార్థుల తో కలిసి భోజనం చేసి అక్కడే బస చేశారు.ఈ కార్యక్రమంలో కొరివి అరుణకుమార్,మేకల నర్సయ్య,గుండటి శ్రీనివాస్ రెడ్డి,గంధం శ్రీనివాస్ గౌడ్, పెద్దిగారి తిరుపతి,వంగ హరీష్ గౌడ్, మునిగంటి అనిల్,కొట్టే ప్రభాకర్, కాంపెల్లి కీర్తి కుమార్,సిద్ది లక్ష్మన్, వార్డన్ అంజయ్య పాల్గొన్నారు.

## అకాలమరణంలోనూ ఇద్దరి జీవితాలకు వెలుగులిచ్చిన ఆటో మొబైల్ వ్యాపారి

- దుఃఖంలో కూడా కార్నియాలను దానం చేసిన కుటుంబం
- కార్నియాలను సేకరించిన సదాశయ ఫౌండేషన్



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 18 :** పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో ఆటో మొబైల్ రంగంలో మూడు దశాబ్దాలకుపైగా నమ్మకం, సేవ, మానవత్వానికి ప్రతిరూపంగా నిలిచిన వ్యాపారవేత్త వాసిరెడ్డి సత్యనారాయణ రెడ్డి (60) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మరణం పట్టణ వ్యాపార, సామాజిక వర్గాల్లో తీవ్ర విషాదాన్ని కలిగించింది. స్థానిక శ్రీనగర్ కాలనీలో నిర్వహిస్తున్న వెల్కమ్ ఆటోమోటివ్స్, అలాగే లక్ష్మీ ఆటోమోటివ్ పేరుతో టీవీఎస్ సబ్ డీలర్‌గా వాహనాలు, స్పేర్ పార్ట్స్ విక్రయం చేస్తూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఆయన.. వ్యాపారవేత్త మాత్రమే కాదు, ఎన్నో కుటుంబాల అండగా నిలిచిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. “కస్టమర్ కాదు స్వంత మనిషి” అనే భావంతో ప్రతి ఒక్కరిని ఆదరించే స్వభావం ఆయన ప్రత్యేకత అని స్థానికులు పేర్కొన్నారు. అకాలమరణం లోనూ మానవత్వం చిరస్థాయిగా నిలిచింది. సదాశయ ఫౌండేషన్ వాసు సహకారం తో ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నాయక్ ద్వారా నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ నేత్రాలతో ఇద్దరు అంధులకు చూపు ప్రసాదం లభించడంతో, “సత్యనారాయణ రెడ్డి ఈ లోకాన్ని విడిచిపోయినా ఆయన చూపు మాత్రం మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు నింపుతోంది”అని పలువురు అన్నారు. దుఃఖంలోనూ ఉన్నత సేవకు అంగీకరించిన కుటుంబ సభ్యులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రవణ్ కుమార్,కార్యదర్శి లింగమూర్తి,ప్రతి నిధులు సానా రామకృష్ణా రెడ్డి,నూక రమేష్,లగిశెట్టి,చంద్రమౌళి,మారెల్లి రాజిరెడ్డి, భీష్మాచారి,వాసు,అనంతరాములు,కవిత,చంద్రశేఖర్ తదితరులు అభినందించారు.

# ప్రాణం పోయినా కాంగ్రెస్ పార్టీ మారను

**- నాలుగు దశాబ్దాల నిబద్ధతకు ప్రతీక జెల్లా రవీందర్**
**- జీవన్ రెడ్డి ఆరాధకుడిగా, కాంగ్రెస్ సైనికుడిగా పయనం**
**- పివి నరసింహారావు స్ఫూర్తితో ప్రారంభమైన రాజకీయ ప్రయాణం**
**- జగిత్యాల 47, 48 వార్డుల ఇంచార్జ్ కాంగ్రెస్ నాయకుడు జెల్లా రవీందర్**



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 18 :** మాజీ ప్రధానమంత్రి శ్రీ పాములపర్తి వెంకట నరసింహారావు స్వగ్రామం వంగర (భీమదేవరపల్లి మండలం, పూర్వం కరీంనగర్ జిల్లా)లో 06-06-1966న జన్మించిన జెల్లా రవీందర్ చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, ప్రజాసేవ, రాజకీయ విలువలను అలవర్చుకున్నారు. ఆయన తండ్రి జెల్లా రాజలింగం టైలర్ వృత్తి కారణంగా కుటుంబం 1980లో జగిత్యాలకు వలస వచ్చింది. అప్పటి నుంచి రవీందర్ జీవితం మొత్తం జగిత్యాల పట్టణ ప్రజలతో, ప్రజాసేవతో ముడిపడి పోయింది.

**- 40 ఏళ్ళకుపైగా అచంచల నమ్మకం 'కాంగ్రెస్ నా తల్లి'**

1983లోనే పార్టీ జెండా పట్టుకున్న రవీందర్, అప్పటి కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ పివి నరసింహారావును ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్‌ను ఒక 'తల్లి'గా భావిస్తూ తన రాజకీయ ప్రయాణాన్ని మొదలుపెట్టారు. అప్పటి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి చెందిన జీవన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఎక్సైజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటికీ, తరువాత ఆయన కాంగ్రెస్ పార్టీలోకి చేరిన రోజు నుంచే రవీందర్ జీవితంలో కొత్త అధ్యాయం మొదలైంది.

**- జీవన్ రెడ్డి అంటే అభిమానం కాదు. ఆరాధన..**

జీవన్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన క్షణం నుంచి నేటివరకు రవీందర్ ఆయనకు గట్టి అనుచరుడిగా, అంకితభావంతో కూడిన సైనికుడిగా నిలిచారు. జీవన్ రెడ్డి కండువా కప్పుకోవడం నా జీవితంలో గర్వకారణం. ఆయన నాయకత్వం నాకు దిశానిర్దేశం అంటూ రవీందర్ గర్వంగా చెప్తారు.

**- పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా విశ్వాసం తగ్గలే**

ఏ పరిస్థితుల్లోనైనా, ఏ రాజకీయ హడావుడి వచ్చినా కాంగ్రెస్ పార్టీపై తన భక్తి, విశ్వాసం ఏమాత్రం తగ్గలేదని జెల్లా రవీందర్ స్పష్టంచేస్తారు. ప్రాణం పోయినా పర్వాలేదు, కానీ పార్టీని మార్చే ప్రసక్తే లేదు. నా జీవితం, నా సేవలు మొత్తం కాంగ్రెస్ కోసమే. జీవన్ రెడ్డిపైనున్న నా నమ్మకం మారదని ఆయన ధైర్యంగా చెబుతారు. ప్రస్తుతం రవీందర్ జగిత్యాల తారకరామ్ నగర్ 47, 48 వార్డుల కాంగ్రెస్ ఇంచార్జ్‌గా చురుకుగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు.

# సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 18 :** సర్వీస్లో ఉన్న ఉపాధ్యాయులను టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుకోవెల శ్యామ్ సుందర్ అన్నారు.మంగళవారం జగిత్యాల అర్బన్ మండలంలో తెలంగాణ రాష్ట్ర ఐక్యోపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తిరుకోవెల శ్యామ్ సుందర్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలనుండి విధులు నిర్వర్తిస్తూ బోధనలో నిమగ్నమైన వారిని ఆందోళనకు గురి చేస్తూ ఉద్యోగ చరమంఖంలో అర్హత పరీక్షతో భయభ్రాంతులకు గురి చేయడం న్యాయమన్నారు. అసంబద్ధమైన పాత ఉపాధ్యాయుల సర్దుబాటు విధానాన్ని పక్కన పెట్టి నేటి సమాజ అవసరాలకు అనుగుణంగా సర్దుబాటు చేయాలని, పాఠశాలకు పది మంది విద్యార్థులకు ఇద్దరు ఉపాధ్యాయులు, తర్వాత తరగతికి ఒక ఉపాధ్యాయులు ఉండాలని కోరారు. జి. ఓ నెంబర్ 25 సవరించి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేయాలని,కెజిబివి ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయాలన్నారు.



గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాల న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ టి శ్రీనివాస్, కోశాధికారి ఓజ్జ శ్రీనివాస్, మండల అధ్యక్షులు బల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మక్కా-మదీనా రహదారిపై
# భయానక ప్రమాదం

**-45 మంది ఉమ్రా యాత్రికుల మరణం దురదృష్టకరం : బలిజ రాజారెడ్డి**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవం బర్ 18 :** మక్కా నుండి మదీనాకు వెళుతున్న ఉమ్రా యాత్రికుల బస్సు ఎదురుగా వచ్చిన డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొనడంతో భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది ఢీకొన్న వెంటనే మంటలు వేగంగా వ్యాపించడంతో బస్సు పూర్తిగా దగ్ధమై అందులో ఉన్న 45 మంది యాత్రికులు సజీవదహనమై మృత్యువాత పడ్డారు ఈ దారుణ ఘటన ప్రాంతమంతటా విషాదాన్ని నెలకొల్పింది ఈ హృదయ విదారక ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (పిడబ్ల్యూజేఎఫ్) స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి మాట్లాడుతూ ఈ ఘటన అత్యంత బాధాకరం బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయం అందేలా కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలి యాత్రికుల భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయడం అత్యవసరం ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు కఠినమైన జాగ్రత్తలు తీసుకోవాలి అని అన్నారు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారి ఆత్మలకు శాంతి చేకూరాలని అల్లాహ్ ధైర్యం ప్రసాదించాలని ప్రార్థిస్తున్నానని రాజారెడ్డి పేర్కొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**-మున్సిపల్ కమిషనర్ రవీందర్**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల నవంబర్ 18 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం భాగంగా మంగళవారం కోరుట్ల మున్సిపల్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్ స్వయంగా ప్రజలకు సిబ్బందికి ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతపై మాదకద్రవ్యాల ప్రభావం సొసైటీ మరి దేశాభివృద్ధిపై తీవ్రమైన ప్రతికూలతలు చూపుతాయని చెప్పారు యువత పెద్ద ఎత్తున మాదకద్రవ్యాల నిర్మూలన ఉద్యమంలో పాల్గొంటే మాత్రమే నషాముక్త్ భారత్ సాధ్యమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సురేష్, టీపీఓ ప్రవీణ్ కుమార్ మేనేజర్ శ్రీనివాస్, 200 మంది ఎస్ హెచ్ జి మహిళలు మున్సిపల్ సిబ్బంది మరి పట్టణానికి చెందిన పలువురు ప్రజలు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

## నూతన ఎంపీడీఓను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,నవంబర్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన పాడి వెంకట ప్రసాద్ ను వెల్గటూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుచల్లూరిరాంచంద్రం గౌడ్,జూపాక కుమార్ఆధ్వర్యంలో మాజీ సర్పంచులు,ఎంపిటిసిలు,ఏఎంసి చైర్మన్, నాయకులు,కార్యకర్తలు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడంతో పాటు శాలువా కప్పి సన్మానం చేశారు.కార్యక్రమంలో పత్తిపాక వెంకటేష్,మూగలసత్యం గుండ జగదీశ్వర్,బందెలనరసయ్యగౌడ్,రంగు తిరుపతి గౌడ్,కొప్పుల సురేష్, గాగిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,కారుకూరి సత్తయ్య,అనుమాల తిరుపతి,గంగుల నగేష్,సనీల్, ఎల్లయ్య,రవి,సత్యం, తిరుపతి, రవి, వెంకటేష్, మహేష్, అశోక్ పాల్గొన్నారు.

## వైభవంగాశ్రీ ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి స్వామివారి కళ్యాణం



**చురకలు విలేకరి, జగిత్యాల,నవంబర్ 18 :** జగిత్యాల పట్టణంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో అంగరంగ వైభవంగా ధన్వంతరి జయంతి సందర్భంగా ఉదయం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.ఈ సందర్భంగా ధన్వంతరి జయంతిని పురస్కరించుకొని ప్రత్యేకంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీ ధనలక్ష్మి సమేత శ్రీ ధన్వంతరి స్వామివారి ఉత్సవమూర్తులను ఆసీనులు చేసి స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా వేద పండితులు బ్రాహ్మణోత్తములచే కళ్యాణాన్ని నిర్వహించారు. విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించి నిర్ధానంద బడుతులయ్యారు. భక్తులకు తీర్థప్రసాదాలను అందేసి స్వామి అమ్మవార్ల కళ్యాణ అక్షింతలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు వద్ద గట్ట రాజన్న, నొడ్నాల శ్రీనివాస్-లత, మేనేజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్, భారతాల రాజసాగర్, గీత, వడ్ల గట్ట శంకర్, పడ్లగట్ట గోప్, స్వాతి, పెద్ది శ్రీనివాస్, మహేశ్వరి, తిరుపతి, సునీత, సాయిరాణి, రాజేష్, అర్చకులు ప్రణయ్, నరేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, నవంబర్ 18 :** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, డ్రగ్స్ బారిన పడకుండా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు అల్లకట్టు సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర నర్సన్ లింగంపల్లి లక్ష్మి, ఉపాధ్యాయులు మండలోజు ఆశోక్, చిలుముల రాజేష్, అడెవు నరేష్, అల్లాడి హరిప్రసాద్, బొల్లు శంకర్, గైని జ్యోతి, వేముల మౌనిక, విద్యార్థులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామ్యులు కావాలి

**-జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**



**చురకలు విలేకరి, కొడిమ్యాల, నవంబర్ 18 :** మాదకద్రవ్యాల నిర్ములనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని జగిత్యాల జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు.కొడిమ్యాల మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జగిత్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్స్ రికార్డులను పరిశీలించి, ఫార్మసీ రూమ్‌లో అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని, మందులను ఎక్స్పైరీ డేట్ చూసుకుంటూ రోగులకు అందించాలని తెలిపారు. పిల్లలకు ఇచ్చే టీకాలను సరైన టెంపరేచర్ నందు భద్రపర్చాలని సూచించారు.ల్యాబ్‌ను పరిశీలించి పేషెంట్కు అవసరమైన రక్త పరీక్షలు చేసి తగిన మందులు ఇవ్వాలన్నారు. మాదకద్రవ్యాలు వాడడం వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, జీవితాలు కోల్పోతారని,కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని,డ్రగ్స్ జరిగే అనర్థాల గురించి ప్రజలకు సిబ్బందికి అవగాహన కల్పిస్తూ సిబ్బంది,ప్రజల చేత మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్, మండల వైద్యాధికారులు డాక్టర్ నరేష్, డాక్టర్ పరమేశ్వరి, డిపిఓ (ఎన్సిడి) రవీందర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజశేఖర్, జిల్లా సీనియర్ అసిస్టెంట్ కుతుబుద్దీన్, సత్యప్రసాద్, సూపర్వైజర్లు వెంకట నరసమ్మ, అలివేలు,ఫార్మసీ ఆఫీసర్, నర్సింగ్ ఆఫీసర్స్,ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

**-జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, నవంబర్ 18 :** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నషా ముక్త భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవ సంధర్భంగా జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, విద్యార్థులచే మాదక ద్రవ్య నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్ రహిత జీవన శైలి అనుసరిస్తూ, తమ వంతుగా కృషి చేయలని ఆయన తెలిపారు. యువత మాదకద్రవ్యాల అలవాటుకు దూరంగా ఉండాలని డ్రగ్స్ మహమ్మారి జీవితాలను నాశనం చేస్తుందని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని డ్రగ్స్ను అరికట్టేందుకు ప్రభుత్వం అన్ని విధాల చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. చెడు వ్యసనాలకు గురైన వ్యక్తి బయటకు రాలేదని, మానసికంగా, ఆరోగ్యంగా దెబ్బతింటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, డిడబ్ల్యువో బోనగిరి నరేష్, డిఎంఎ హెచ్వో డా.ప్రమోద్ కుమార్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, బిసి వెల్ఫేర్ అధికారిణి సునీత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మాదకద్రవ్యాల నివారణకు
# సమష్టిగా కృషి చేయాలి



**చురకలు విలేకరి, రాయికల్ నవంబర్ 18 :** మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ అన్నారు. మంగళవారం జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రగ్స్ నియంత్రణపై మున్సిపల్ కార్యాలయం,ప్రభుత్వ బాలుర పాఠశాలలో అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాదక ద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తును నాశనం చేస్తుందన్నారు.ఎంతో మంది మత్తు పదార్థాలకు అలవాటు పడి కుటుంబీలకు తీరని శోకం మిగులుస్తున్నారన్నారు.యువత బాగా చదువుకుని జీవితంలో రాణించాలని సూచించారు. బాగా చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వివరించారు.యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారి వారి కుటుంబీకులను ఇబ్బందుల పాలు చేయవద్దని ఆయన సూచించారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాలు విక్రయించినట్లు తెలిసినా, ఎవరైనా తీసుకున్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి,సీనియర్ అసిస్టెంట్ హరీశ్,వార్డ్ ఆఫీసర్స్ ప్రత్యూష,నరేష్,రాజ్ కుమార్, సిబ్బంది రాకేష్,సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అండర్-17 ఖో-ఖో పోటీలకు
# ఎన్నికైన కేపీఎస్ విద్యార్థులు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, నవంబర్ 18 :** సంయుక్త కరీంనగర్ జిల్లా అండర్-17 ఖో-ఖో పోటీలు గత ఆదివారం (నవంబర్ 15) కోరుట్లలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి. వివిధ జిల్లాల నుంచి వచ్చిన జట్లు తమ ప్రతిభను చాటుకొని పోటీలను ఉత్కంఠ భరితంగా మార్చాయి.ఈ పోటీల్లో జగిత్యాల జిల్లా మొదటి స్థానం సాధించింది. ముఖ్యంగా కేపీఎస్‌కు చెందిన విద్యార్థినులు అల్లె హేమా హసిని అద్భుత ప్రతిభతో గోల్డ్ మెడల్ సాధించి, తమ జట్టుకు విజయం తేవడంలో కీలక పాత్ర పోషించారు. వారి విజయంపై కేపీఎస్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేష్ అధ్యాపక బృందం హేమా, హసినిని అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాల గర్వకారణమని పేర్కొన్నారు. రాబోయే రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా ప్రఖ్యాతి సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

# మల్లన్నస్వామి దేవాలయాన్ని సందర్శించిన డిఎస్పీ




**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 18 :** గొల్లపల్లి మండలం మల్లన్న పేట గ్రామంలో గల దొంగ మల్లన్న స్వామి దేవాలయాన్ని మంగళవారం జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ సందర్శించి రాబోయే మల్లన్న జాతర భద్రత ఏర్పాట్ల గురించి పర్యవేక్షించారు.డిఎస్పీ వెంట ధర్మపురి సిఐ రాంనరసింహారెడ్డి జాతర భద్రత ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ స్థానిక ఎస్ఐ, పోలీస్ సిబ్బందికి,మల్లన్నపేట జాతర సందర్భంగా తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్ల గురించి, ట్రాఫిక్ రెగ్యులరైజేషన్ గురించి,జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జాతరకు వచ్చే భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో జాతర నిర్వహించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి. పోలీసులు పాల్గొన్నారు.

# ధర్మపురి ఎస్సైగా మహేష్



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 18 :** ధర్మపురి ఎస్సైగా గురక మహేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సిరిసిల్ల జిల్లా కోనరావుపేట గ్రామం 2020 బ్యాచ్ కు మహేష్ భీంగల్ నుండి ధర్మపురికి బదిలీపై వచ్చారు. గతంలో మొదటి పోస్టింగ్ నిజామాబాద్ జిల్లాలోని మోపాల, తర్వాత నిజామాబాద్ రూరల్, భీంగల్ లో పని చేశారు. ఆయన అంతకుముందు ధర్మపురి శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని మహేష్ తెలిపారు.

# కోటేశ్వరాలయంలో మాసశివరాత్రి పూజలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,నవంబర్ 18 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ పార్వతి కోటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా కోటేశ్వరస్వామికి అభిషేకాలు,సామూహిక సత్యానారాయణ స్వామివ్రతాలు,అన్న పూజలతో పాటు ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొన్నారు.అనంతరం మొగిలి పాలచంద్రయ్య,దేవమ్మజాబితా పూర్ కు చెందిన వారు భక్తుల కు అన్న ప్రసాద వితరణ గావించారు.మాస శివరాత్రి, కార్తీక మాసం చివరిదశ కు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో గోదావరి స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయంలో అన్నప్రసాద వితరణ చేసిన వారిని ఆలయకమిటి తరుపున శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రములో చైర్మన్ పూదరి రమేష్,ధర్మకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.



# పట్టపగలే వెలుగుతున్న వీధి దీపాలు...పట్టించుకోని అధికారులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 18 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్న విద్యుత్ అధికారులు పర్యవేక్షణ కరువై వారి నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతున్నాయి. దీంతో విలువైన విద్యుత్ వృధా అవుతుందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీధి దీపాల నిర్వహణలో ఉన్న సమస్యలను విద్యుత్ సిబ్బంది పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామాల్లో వీధిదీపాలు నిరంతరం వెలుగుతూనే ఉంటాయి. పగలు రాత్రి తేడా లేకుండా వెలుగు తుండంతో వందలాది యూనిట్ల విద్యుత్ వృధా అవుతుంది.ఈ విషయం పై సెస్ అధికారుల ను ఎన్నిసార్లు సంప్రదించిన స్పందించకపోవడం శోచనీయం.గ్రామ పంచాయతీలో ప్రత్యేక లైన్‌లు ఏర్పాటు లేకపోవడం కారణమా విద్యుత్తు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం మూలంగా పట్టపగలే వీధి దీపాలు వెలుగుతున్నాయా అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వం నిరంతరం విద్యుత్‌ని అందించడానికి వేలకోట్లు వెచ్చిస్తున్న.. విద్యుత్తును ఆదా చేయాల్సిన సంబంధిత అధికారులు ఉద్యోగ ధర్మంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.నిర్లక్ష్యాన్ని విడనాడి పట్టపగలు విద్యుత్ దీపాలు వెలగకుండా ఇప్పటికైనా సెస్ అధికారులు పర్యవేక్షణ చేయాలని చట్టారీత్య చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

**-విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో జరిగిందా?**
**-ఇంట్లో దేవునికి దీపం పెట్టగా ఆ దీపం ప్రమాదవశాత్తు ఇల్లు అంటుకొని దగ్ధం అయ్యిందా?**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 18 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని గాంధీ ఏరియాలోని ఆరవ వార్డు లో అవుసుల లక్ష్మీపతికి చెందిన ఇంటిని ఇదే గ్రామానికి చెందిన మధురాల నరసింహులు అద్దెకుంటున్నారు.మంగళవారం ఉదయం 9 :00 గంటల ప్రాంతంలో ప్రమాద వశత్తు గుణ పెంకుల ఇంటి ముందు గది పైకప్పు దగ్ధమయింది అందులో ఉన్న బీరువా కొంత నగదు వెండి బంగారు నగలు విలువైన వస్తువులు ఖాళీ బూడిదయ్యాయి.ఈ ఘటనలో దగ్ధమైన గది ఇంటి పైకప్పు కూలిపోయే ప్రమాదము ఉంది,దీంతో వెంటనే ఇంటి చుట్టూ పక్కల వారు గ్రామస్తులు కొంతమంది కలిసి మంటలను ఆర్పే వేస్తుండగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం నుండి అగ్నిమాపక సిబ్బంది వచ్చి పూర్తిగా మంటలను అదుపు చేశారు.ఎల్లారెడ్డిపేట పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటన షార్ట్ సర్క్యూట్ తో జరిగిందా? ఇంట్లో దేవునికి దీపం పెట్టగా ఆ దీపం ప్రమాదవశాత్తు ఇల్లు అంటుకొని దగ్ధంఅయ్యిందా? తెలియాల్సిఉంది.ఈ నిరుపేద బీసీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# అండర్ 14 క్రికెటర్‌కు సన్మానం

**-ఉన్నత స్థాయిలో రాణించాలి**
**-ప్రవీణ్ జె టోనీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 18 :** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామం కు చెందిన విద్యార్థి,సెప్టెంబర్ టెన్త్ రాజీవ్ నగర్ లో జరిగినటువంటి అండర్ 14 జిల్లా జట్టు కోసం మొదటగా 300పైగా క్రీడాకారులు పాల్గొన్న క్రీడాకారులలో,అందులో నుండి 30 ప్రభుబుల్స్ సెలెక్ట్ చేయడం జరిగింది.మంచి ప్రతిభ చూపిన 18 మంది క్రీడాకారులు సెలక్ట్ చేయడం జరిగింది.తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన పాలకుర్తి ఆశ్రిత్ సాయి అనే అబ్బాయి (మాస్టర్ మైండ్ స్కూల్ సిరిసిల్ల) విద్యార్థి జిల్లా జట్టు కీ సెలెక్ట్ అయ్యాడు.కరీంనగర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి టోర్నీ జరుగుతుంది. నేడు ఇట్టి విద్యార్థి నీ తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయంలో అధ్యక్షుడు జలగం ప్రవీణ్ టోనీ శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది, భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించాలని కోరుతూ తనకు నూతన క్రికెట్ బ్యాట్ అందివ్వడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ప్రవీణ్ తో పాటు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నేరెల నరసింగం గౌడ్, డైరెక్టర్స్ పొన్నాల పరుశురాం,ఆరేపల్లి బాలు,పార్టీ నాయకులు మచ్చ శ్రీనివాస్,గుగ్గిళ్ళ శ్రీకాంత్ గౌడ్,గట్టు లింగా రెడ్డి,మహేష్ క్రికెట్ కోచ్ చుంచుల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# లోక కళ్యాణార్థం శ్రీలక్ష్మీనరసింహుని కళ్యాణ మహోత్సవం

**-ఆలయ చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి**

**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 18 :** వీణవంక మండల పరిధిలోని కోర్కర్ గ్రామంలోని అతి పురాతన వైష్ణవ దేవాలయంగా ప్రసిద్ధిగాంచిన, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.ఆలయ చైర్మన్ కర్ర హరీన్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించారు.ఉత్సవాలలో భాగంగా మంగళవారం సుదర్శన యాగం, సామూహిక హోమాలు కన్నుల పండుగ 100 జంటలు హోమాధి కార్యక్రమంలో పాల్గొని,శ్రీ లక్ష్మీనరసింహుని ఆశీర్వచనాలు పొందారు.సాయంత్రం శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణమా, పంచభూతాలు దద్దరిల్లెల, ఆలయ కమిటీ పెద్దల సమక్షంలో భక్తుల భజన కీర్తన నడుమ పండుగ వాతావరణం లో కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ ఆవరణలో మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.కోర్కల్ పరిసర గ్రామాలైన



దేశాయిపల్లి, శ్రీరాముల పేట, రెడ్డిపల్లి, కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొని టెంకాయలు కొట్టి,స్వామివారిని దర్శించుకుని, కుటుంబ సమేతంగా తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ మహోత్సవాలలో ఆలయ చైర్మన్ కర్ర హరిన్ రెడ్డి,(ఎన్ ఆర్ ఐ) వైస్ చైర్మన్ సంఘ సమ్మయ్య, శ్రీధర్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,ఆలయ కమిటీ పెద్దలు,అమ్మ ఫౌండేషన్ కళా బృందం ,గ్రామ పెద్దలు, యువకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**కమాన్‌పూర్ నవంబర్ 18 :** మృతుని కుటుంబానికి దుద్దిళ్ల చేయు తద్వారా మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు మంగళవారం బియ్యం అందజేశారు. కమాన్‌పూర్ మండలంలోని జూలపల్లి గ్రామానికి చెందిన ముత్యాల సంతోష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా..సదరు బాధిత కుటుంబ సభ్యులను కమాన్ పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చైర్మన్ వైనాల రాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. అలాగే "దుద్దిలళ్ల చేయూత "కార్యక్రమంలో భాగంగా ఆ కుటుంబ సభ్యులకు 25 కేజిల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు బూస తిరుపతి, నాయకులు యూసుఫ్‌లల్లూలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు ప్రారంభం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట నవంబర్ 18 :** ఎల్లారెడ్డి పేట మండలం లోని రాచర్ల బొప్పాపూర్,గొల్లపల్లి సత్య సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని ఉత్సవ కార్యక్రమాలు 18వ తేదీ మంగళవారం రోజున అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం ఓంకారం,జ్యోతి ధ్యానం,సుప్రభాతం,వేద పఠనం,పతాకావిష్కరణ,నగర సంకీర్తన,కలశపూజ, అష్టోత్తర శతనామావళి,మహా రుద్రాభిషేకం,గణపతి హోమం, ఇత్యాది కార్యక్రమాలు నిర్వహించారు. అన్నప్రసాద వితరణ గావించి సాయంకాల వేళ గొల్లపల్లి వేణుగోపాల స్వామి గుడి వద్ద నుండి బొప్పాపూర్ గ్రామంలోని సత్యసాయి మందిరం వరకు సత్యసాయి బాబా వారి చిత్రపటాన్ని రథంపై ఊరేగిస్తూ భజన కీర్తనలు ఆలకిస్తు రథయాత్ర చేపట్టారు.ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు సత్యసాయి మందిరంలో వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చివరి రోజైన 23వ తేదీన ఆదివారం రోజున స్వామివారి 100వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు సత్యసాయి సేవా సంస్థ వారు తెలిపారు .ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా వారి కృపకు పాత్రులు కావాలని సత్యసాయి బాబా సేవాసంస్థ నిర్వాహకులు భక్తులను కోరారు.

# మాదక ద్రవ్యాలపై అవగాహన



**చురకలు విలేకరి, గొల్లపల్లి, నవంబర్ 18 :** గొల్లపల్లి మండలం చిల్వా కోడూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలు తీసుకోవడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు. ఎవరైనా నిషేధ మాదకద్రవ్యాలు అమ్మిన కొన్న వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేదిక్ వైద్యాధికారిని డాక్టర్ పద్మజ, కార్యదర్శి రఘు రాజ్, ప్రైమరీ స్కూల్ టీచర్ ప్రశాంత్, అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి, దాసరితిరుపతి, లక్ష్మీ సునీత రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కాదు.. నయవంచన..

**-హుజురాబాద్‌లో.. బూత్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 18 :** మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరిట సంబరాలు చేపట్టాలనుకోవడం విడ్డూరంగా ఉందని,రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ ముమ్మాటికి నయవంచన పాలన చేస్తోందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి విమర్శించారు.హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి మాట్లాడుతూ బుధవారం హుజురాబాద్లో తలపెట్టినబూత్ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.బూత్ అధ్యక్షులు,కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని సూచించారు. దీనికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ హాజరవుతారని తెలిపారు. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా క్షేత్రంలో ఎండగట్టడానికి, పార్టీ శ్రేణులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం చేయడానికి సమావేశంలో తగిన కార్యచరణ రూపొందిస్తామన్నారు.రాష్ట్రంలో రెండేళ్ల ప్రజా పాలన నయవంచన పాలనగా మారిందన్నారు. వంద రోజుల్లో పూర్తి చేస్తామన్న ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదని, రేవంత్ రెడ్డి మాటల గారడితో పథకాలన్నింటినీ ఆటకెక్కిం చారని,బీసీలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్కు దక్కుతుందన్నారు.బీసీల ఓట్లు దండుకోవడానికి బీసీ డిక్లరేషన్ పేరిట ప్రకటించిన వాగ్దానాలన్నీ పటాపంచల య్యాయని, కాంగ్రెస్ 42% బీసీ రిజర్వేషన్ల డ్రామా చేసి, చేతులు దులుపు కోవాలనుకున్న, నేడు చేతులు కాలే పరిస్థితి ఏర్పడిందన్నారు. 55 ఏళ్లు కేంద్రంలో అధికారంలో ఉండి కాంగ్రెస్ ఏనాడైనా బీసీ రిజర్వేషన్ల కోసం పాటు పడిన దాఖలాలు లేవని తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం మళ్లీ డ్రామాలు మొదలుపెట్టిందని విమర్శించారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి ,జిల్లా కార్యదర్శి నరసింహ రాజు ,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ హుజురాబాద్ నియోజకవర్గ మండల అధ్యక్షులు రాముల కుమార్, తుర్పాటి రాజు,కొలకాని రాజు, సంపెల్లి సంపత్ రావు,బైరెడ్డి రమణారెడ్డి, బత్తిని నరేష్, ర్యాకం శ్రీనివాస్,జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు కు పరామర్శ**

బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు మాతృమూర్తి రావుల అనసూయ అకాల మరణం చెందడంతో మంగళవారం సైదాపూర్ మండలం ఎలబోతారంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గంగాడి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మాజీ కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, తిప్పబత్తిని రాజు, గంట సంపత్, భాస్కర్ యాదవ్, పర్థం రాము తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికలకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట నవంబర్ 18 :** ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట,వీర్నపల్లి మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధం.కావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మంగళవారం పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు డిసెంబర్ 9తర్వాత జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్పంచులు వార్డు మెంబర్లకు రిజర్వేషన్ల వారీగా పోరాటానికి సిద్ధంగా ఉండి అధిక



సంఖ్యలో సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవాలని అన్నారు ప్రభుత్వం ఒకవైపు అభివృద్ధి పనులు.మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతుందని వీటిని గ్రామాలలో కిందిస్థాయి వరకు తీసుకెళ్లాలని అన్నారు.ఇప్పుడు జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికలు 50 శాతం రిజర్వేషన్లకు.లోబడి ఈ ఎన్నికలు జరుగుతాయని వీటిపై కార్యకర్తలు నాయకులు అధిష్టానం పిలుపుమేరకు అవగాహనతో ఉండాలి అన్నారు కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు తిరిగి వెళ్ళిపోకుండా మార్చి లోగా ఈ ఎన్నికలను నిర్వహించేందుకు ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలను చేపట్టడం జరుగుతుందన్నారు ఐకెపి సహకార సంఘాల ద్వారా వడ్ల కొనుగోలు సజావుగా జరుగుతుందని అన్నారు.సన్న బియ్యం విద్యుత్ సబ్సిడీ. 500 కే సిలిండర్ ఉచిత బస్సు ప్రయాణం ప్రజలు మరువలేని సంక్షేమ పథకాలుగా చెప్పుకోవడం జరుగుతుందన్నారు జూబ్లీహిల్స్ ఎన్నిక తర్వాత కార్యకర్తలు నాయకులలో ఉత్సాహం రెట్టింపు అయిందని ఇదే జోష్లో గ్రామపంచాయతీ సర్పంచులు ఉప సర్పంచ్‌లు వార్డ్ మెంబర్లను కైవసం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# నిలి-చిన కాంటేవాడ బుగ్గజికి సన్మానం

**ఓసి1 ఉద్యోగులు భేష్, అభనందనలు**

**-గని మేనేజర్ రావుల పాపయ్య, ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ నవంబర్ 18 :** బొగ్గు నాణ్యతా వారోత్సవాలు-2025 పురస్కరించుకొని సింగరేణి సంస్థ ఆర్జి3 ఏరియా ఓసి1 సైట్ ఆఫీస్ వేదిక వద్ద బొగ్గు నాణ్యత మెరుగుదల మరియు ప్రాముఖ్యత అంశం మీద గని మేనేజర్ రావుల పాపయ్య క్విజ్ నిర్వహించి బొగ్గు నాణ్యత గురించి వివరించి, సరియైన జవాబు చెప్పిన ఉద్యోగులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ క్విజ్ లో ఉత్సాహంగా పాల్గొని బహుమతులు పొందిన రాధాకృష్ణ, శంకర్, ఆరిఫ్, ప్రవీణ్, బుగ్గాజీ, సైండ్ల సత్యనారాయణ, ఆకుల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్ లతో పాటు సర్వే విభాగం బదిలి వర్కర్ మహిళ ఉద్యోగులు మహమ్మద్ రేష్మా, మేక వేదప్రియలు గత ఆరు నెలల క్రితమే భర్తీయై గైర్హాజరు కాకుండా, జిజ్ఞాసతో కష్టపడి పనిచేస్తూ, సింగరేణి అన్ని రకాల కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నందుకు ప్రత్యేకంగా అభినందించారు. ఇదే వేదికలో పాల్గొన్న సేఫ్టీ విభాగము జనరల్ అసిస్టెంట్ బుగ్గాజి 58 సంవత్సరాల వయసులో ఇటీవలే మూడు కిలోమీటర్ల సైకిల్ రన్ పోటీలలో 30-35 సంవత్సరాల యువతతో పోటీపడి ఆర్జి3 ఏరియా లెవెల్లో మొదటి స్థానంలో నిలిచి ఈనెల 24, 25 తేదీలలో భూపాలపల్లి జరిగే రీజనల్ మీటింగ్ ఎంపికైనందుకు ఐఎన్టియూసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించినారు. ఈ కార్యక్రమంలో గని అధికారులు బైరి రమేష్, అజయ్ కుమార్, కిషన్, మధు, కోట రమేష్, రాజు, కోక సాయి స్వరూప్, ఏఐటీయూసీ పిట్ కార్యదర్శి డిటి రావు, నాయకుల ప్రభాకర్ రెడ్డి, తోకల ప్రవీణ్ రెడ్డి, గని ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 18 :** రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు మంగళవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 170 ఖాళీ క్వార్టర్లు ఉండగా, మెడికల్, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 94 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 37 మంది ఉద్యోగులు హాజరై, 21 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్య నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, కోట రవీందర్ రెడ్డి, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, డివై.పియం వి.సునీల్ ప్రసాద్, సివిల్ విభాగం అధికారి దుర్గం శ్రీనివాస్, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వ్యాధి, కంటి వ్యాధుల నిర్ధారణ పరీక్షలు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ నవంబర్ 18 :** పాలకుర్తి మండలం బసంత్ నగర్ లోని అల్ట్రా టెక్ సిమెంట్ లిమిటెడ్ కార్మికులకు భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆల్ట్రాటెక్ ట్రక్ యార్డ్ లారీ ట్రాన్స్పోర్ట్‌లో గుండె వ్యాధి నిర్ధారణ పరీక్షలు,కంటి పరీక్షల వైద్య శిబిరం ఏర్పాటు చేసారు. ఆల్ట్రాటెక్ లాజిస్టిక్ డిప్యూటీ మ్యానేజర్ మధుకర్ సంగా,భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సేల్స్ ఆఫీసర్ నాగరాజు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు నేత్రవైద్య నిపుణులు పూదరి దత్తాగౌడ్ సహకారంతో ఫార్చ్యూన్ మెడ్ కేర్ ఆసుపత్రి కరీంనగర్ వారి సౌజన్యంతో ,నేత్ర వైద్య నిపుణులు డా.భవ్య సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో బీపీ,షుగర్ అవసరమైన వారికి ఇసిజీ,2డి ఎకో,కంటి పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మ్యానేజర్ లాజిస్టిక్స్ సయ్యద్ మునీర్ జానీ,భారత పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డీలర్లు,శాంతనో జాంబరే,రవీందర్ రెడ్డి,ఆసుపత్రి క్యాంప్ ఇంచార్జ్ గజవెల్లి గణేష్ పాల్గొన్నారు.

## 108 సిబ్బంది మానసకు అభినందనలు



**చురకలు విలేకరి, జగిత్యాల, నవంబర్ 18 :** జగిత్యాలలోని 108 సిబ్బంది మంచాల మానస చాకచక్యంగా వ్యవహరించి ఒకరి ప్రాణాలను కాపాడి ఆ కుటుంబాల అభినందనలు అందుకున్నారు. అర్ధరాత్రి ప్రాంతంలో జగిత్యాల రూరల్ మండలం చిన్నగట్టు ఆంజనేయస్వామి దగ్గర బైక్ కారు ఎదురెదురుగా ఢీకొని ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తక్షణమే 108 లో జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు. ఇద్దరికి గాయాలు కాగా ఒకరు ప్రాణాపాయ స్థితిలో ఉండగా 108 సిబ్బంది మంచాల మానస ప్రథమ చికిత్స చేసి తక్షణం ప్రభుత్వాలు చేర్పించి ప్రాణాలు కాపాడారు. దీంతో మానసను కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.

# రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలి

## -కేంద్రమంత్రికి.. మాజీ మేయర్ విజ్ఞప్తి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18 :** రాష్ట్రంలో త్వరితగతిన మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని కోరుతూబీజేపీ నాయకులు కరీంనగర్ నగరపాలక సంస్థ మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరారు. మంగళవారం రోజు హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆద్వర్యంలో కాశాయబృంధం మర్యాద పూర్వకంగా కలసి... శుభా కాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా కరీంనగర్ బీజేపీ నాయకులు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్‌ను కలిసి పలు అంశాలతో కూడిన వినతి పత్రం అందజేశారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు....కరీంనగర్ నగరపాలక సంస్థ సమస్యలతో పాటు కుంటుపడ్డ నగర అభివృద్ధి,15 ఫైనాన్స్ నిధులు, డంపుయార్డు ప్రక్షాలనకు నిధుల విడుదల,మున్సిపల్ ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై మనోహార్ లాల్ ఖట్టర్‌కు వివరించి... వీటి పరిష్కారం కొసం కృషి చేయాలని కోరారు.ఈ సంధర్భంగా మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు మాట్లాడుతూ ....కరీంనగర్ నగరపాలక సంస్థలో పలు రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు... వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీస్కోవాలని మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం లో మున్సిపాలిటీ ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చూడాలని కోరినట్లు తెలిపారు.అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థలో పాలకవర్గం లేకపోవడంతో 15 ఫైనాన్స్ నిధులు విడుదల కాక నిరంతరంగా జరగాల్సిన నగర అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుండి నగరపాలక సంస్థ అభివృద్ధి కి ఎలాంటి నిధులు రాక అభివృద్ధి కార్యక్రమాలు జరగక నగర ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారని వివరించినట్లు తెలిపారు. నగరంలో డంపుయార్డు సమస్య కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఇచ్చిన హామీ మేరకు డంపుయార్డు ప్రక్షాలనకు తగిన నిధులను విడుదల చేసి...స్థానిక ప్రజల సమస్యలను తీర్చాలని కోరినట్లు తెలిపారు.అంతే కాకుండా కరీంనగర్ నగరపాలక సంస్థ పరిదిలో ప్రజలు ఎదుర్కుంటున్న వివిధ రకాల సమస్య లను పరిష్కరించేలా చొరవ తీస్కోవాలని కేంద్ర మంత్రి మనోహార్ లాల్ ఖట్టర్ ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో బీజేపీ అద్యక్షులు రాంచందర్ రావు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు




**చురకలు విలేకరి, రాయికల్, నవంబర్ 18 :**

ఆయిల్ ఫామ్ పంట సాగుతూ రైతులు అధిక లాభాలు పొందవచ్చని జగిత్యాల నియోజకవర్గ ఉద్యాన వన అధికారి కందుకూరి స్వాతి అన్నారు. మంగళవారం రాయికల్ ప్రాథమిక సహకార సంఘం లో ఉద్యాన, వ్యవసాయ, సహకార శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90 శాతం సబ్సిడీ పై 20 రూ. లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80 శాతం నుండి100 శాతం సబ్సిడీ కేటగిరి వారిగా పొందవచ్చు అన్నారు. ప్రతి ఎకరానికి 4200 రూపాయల చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 5 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని, ప్రస్తుతం టన్ను ధర రూ. 19700 ఉందని తెలిపారు.వ్యవసాయ అధికారి ముక్తీశ్వర్ మాట్లాడుతూ రైతులు వరి కొయ్యకాలు కాల్చవద్దని, భూసారం పెంచుకోవాలని,కోతుల బెడద లేని ఆయిల్ పామ్ పంట నాటు కోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్,వైస్ చైర్మన్ బేతి మోహనరెడ్డి, సీఈఓ ఎలిగేటి రవికుమార్, మాజీ చైర్మన్ పడిగెల రవీందర్ రెడ్డి,లోహియా కంపెనీ ప్రతినిది గణేష్,కుమార్ డ్రిప్ కంపెనీ సిబ్బంది తిరుపతి రైతులు పాల్గొన్నారు.

# శీతాకాలపు పొగమంచులో సురక్షిత డ్రైవింగ్



**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, నవంబర్ 18 :** రాత్రిపూట మరియు తెల్లవారుజామున ఏర్పడే దట్టమైన పొగమంచు వలన దృశ్య మానత తగ్గి,రోడ్డు ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంది. వాహన దారుల మరియు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని,కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం,శీతాకాలంలో డ్రైవింగ్ చేసేటప్పుడు పాటించాల్సిన ముఖ్యమైన భద్రతా చర్యలను ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

**తప్పక పాటించాల్సిన భద్రతా చర్యలు**

**తక్కువ బీమ్ ఉపయోగించండి:**

హై బీమ్ లైట్లు పొగమంచు నుండి వెనక్కి ప్రతిబింబించి,దృశ్యమానతను మరింత తగ్గిస్తాయి.కాబట్టి, ఎల్లప్పుడూ తక్కువ బీమ్‌పై డ్రైవ్ చేయండి.

**సురక్షిత దూరం పాటించండి:**

అత్యవసర బ్రేకింగ్‌కు వీలు కల్పించడానికి ముందు వాహనం నుండి సాధారణ దూరం కంటే రెండింతలు ఎక్కువ దూరం ఉంచండి.

**నియంత్రిత వేగం:** పొగమంచు అంటే నెమ్మదిగా డ్రైవింగ్ చేయడం. నియంత్రిత వేగాన్ని పాటించండి మరియు ఆకస్మిక అడ్డంకులకు సిద్ధంగా ఉండండి.ఫాగ్ ల్యాంప్‌లు దృశ్యమానత చాలా తక్కువగా ఉన్నప్పుడు మాత్రమే ఫాగ్ ల్యాంప్‌లను ఆన్ చేయండి. వాహనం ఆపివేసినప్పుడు మాత్రమే ప్రమాద లైట్లను ఉపయోగించండి.

**లేన్ మార్గదర్శకం:** మీ లేన్‌లోనే డ్రైవ్ చేయండి. రోడ్డు గుర్తులు మరియు రిఫ్లెక్టర్‌లను మార్గదర్శకంగా ఉపయోగించండి.

**మెరుగైన అవగాహన కోసం:** ట్రాఫిక్ కదలికలను వినడానికి మరియు పరిస్థితుల అవగాహనను మెరుగుపరచడానికి విండోను కొద్దిగా తెరవండి.

**వైపర్లు & డీఫాగర్లు :** తేమ పేరుకుపోకుండా ఉండటానికి క్రమం తప్పకుండా విండ్‌షీల్డ్‌ను క్లియర్ చేయడానికి వైపర్లు మరియు డీఫాగర్లను ఉపయోగించండి.

**ప్రయాణ సమయం :** పొగమంచు కారణంగా ఆలస్యం సర్వసాధారణం. తొందరపడకుండా ఉండటానికి మీ ప్రయాణాన్ని కొంచెం ముందుగానే ప్రారంభించండి.

**అత్యవసర పరిస్థితి :** దృశ్యమానత సున్నాకి దగ్గరగా ఉంటే,అది తొలగి పోయే వరకు ఆపి, పార్కింగ్ లైట్లు వేసి రోడ్డు పక్కన సురక్షితంగా పార్క్ చేయండి.

**సీటు బెల్టు:** ప్రయాణీకులందరూ ఎల్లప్పుడూ సీటు బెల్టులు ధరించడం తప్పనిసరి.

**వాహనాలు నడిపే సమయంలో చేయకూడనివి**

పొగమంచులో హై బీమ్ ఉపయోగించవద్దు,రోడ్డుపై లేదా బ్లైండ్ వంపుల వద్ద ఆపవద్దు.పొగమంచు ఉన్న పరిస్థితుల్లో ఓవర్‌టేక్ చేయవద్దు.అలసిపోయినప్పుడు లేదా నిద్రపోతున్నప్పుడు డ్రైవ్ చేయవద్దు – పొగమంచు అప్రమత్తతను మరింత తగ్గిస్తుంది.డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్‌ను ఉపయోగించవద్దు, నావిగేషన్ కోసం కూడా."మీ కుటుంబం మీ కోసం వేచి ఉంది, నెమ్మదిగా డ్రైవ్ చేయండి, అప్రమత్తంగా ఉండండి మరియు సజీవంగా చేరుకోండి.

# గోదావరిలో దూకి వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేకరి, ధర్మపురి, నవంబర్ 18 :** హుజురాబాద్ మండలం బెస్తవాడకు చెందిన సంపరి అజయ్(34) అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది మంగళవారం ధర్మపురిలోని గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అజయ్ తల్లి ఇటీవలే మృతి చెందగా, ఇంట్లో ఒంటరిగా ఉంటూ, జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుని సోదరి ఇండ్ల రమ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ధర్మపురి ఎస్ఐ మహేష్ తెలిపారు.

# మంత్రి, కలెక్టర్ వచ్చినా...పిఆర్ ఏఈ డుమ్మ

## -కార్యాలయంలో కానరాని పంచాయతీరాజ్ ఏఈ

**చురకలు విలేఖరి,పెగడపల్లి,నవంబర్ 18 :** జగిత్యాల జిల్లాలోని పెగడపల్లి మండలంలోని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం పర్యటించారు. మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవ, గృహప్రవేశ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ తో కలిసి మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. మండలంలోని ల్యాగలమర్రి గ్రామంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ పాల్గొనినా పెగడపల్లి మండల పంచాయతీరాజ్ ఏఈ అక్కడ విధుల్లో లేకపోవడం ఆశ్చర్యం కలిగించింది. ల్యాగలమర్రి గ్రామంలో మంత్రి ప్రభుత్వ అధికారిక కార్యక్రమం ముగించుకొని సాక్షాత్తు పెగడపల్లి మండల ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చినా గాని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ ఏఈ కనపడకపోవడం అందరిని ఆశ్చర్యపరిచింది. మామూలు రోజుల్లోనే విధుల్లో అలసత్వం వహించే పిఆర్ ఏఈ మంత్రి పర్యటనలో లేకపోవడం విడ్డూరం. అడిగేవారు లేరనే ధీమానో.. విధుల్లో అలసత్వమో ఎవరికి అర్థం కావడం లేదు. పెగడపల్లి మండలానికి జిల్లా కలెక్టర్ వచ్చినా కానరాని పిఆర్ ఏఈ మామూలు పని రోజుల్లో ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నాడో ఎవరికి అర్థమవడం లేదు. మామూలు పని రోజుల్లో విధులకు వచ్చినా గాని విధుల్లో ప్రభుత్వ సమయపాలన పాటించడం లేదనే అభియోగాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పిఆర్ ఏఈ విధుల్లో సమయపాలన పాటించేలా తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

# వాక్ఫ్ బోర్డు చైర్మన్ను కలిసిన ముజాహిద్ హుస్సేన్



**చురకలు విలేఖరి, హుజురాబాద్, నవంబర్, 18 :** మంగళవారం రోజు కరీంనగర్ పట్టణానికి వచ్చిన రాష్ట్ర చైర్మన్ మహమ్మద్ అజ్మతుల్లా హుస్సేన్ ను కలిసిన హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కలిశారు. అయన వెంట కమిటీ సభ్యులు మహమ్మద్ హబీబ్ మహమ్మద్ ఇర్ఫాన్ బాబా తాజుద్దీన్ మహమ్మద్ ఫయాజ్ మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ సయ్యద్ అబ్దుల్ జమీల్ నాయబ్ ఇమామ్ మొహమ్మద్ అబ్దుల్ ఫహీమ్ కందుగుల మజీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ నూరుల్లా ఆధ్వర్యంలో కలిసి హుజురాబాద్ డివిజన్లో లో ఉన్న మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ ఆశిరా?నా దర్గాలు సంబంధించిన వివరాలను వాక్ఫ్ బోర్డు నమోద చేయడానికి హుజరాబాద్ పట్టణంలో ఒక కంప్యూటర్ ఆపరేటర్ను వెంటనే నియమించాలని వాక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలో లేక కరీంనగర్ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఒక కంప్యూటర్ ఆపరేటర్ను వెంటనే హుజరాబాద్ పట్టణంలో నియమించి హుజురాబాద్ డివిజన్ ప్రాంతాలలో ఉన్న మసీదులు ఈద్గాలు కబ్రిస్తాన్లు దర్గాలు ఆషూ ఖానా లాంటి నమోద చేయడానికి వాక్ఫ్ బోర్డ్ చైర్మన్ మహమ్మద్ అజ్మతుల్లా హుస్సేనీ కరీంనగర్ జిల్లా వాక్ఫ్ కమిటీ అధ్యక్షులు సమద్ నవాబ్ ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ అబూబకర్ ఖలీద్ చొరవ తీసుకోవాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వారందరికీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ పట్టణానికి వచ్చిన వాక్ఫ్ బోర్డు చైర్మన్ మహమ్మద్ అజ్మతుల్లా హుసేని శాలువాతో పుష్పగుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు చెప్పిన మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తోపాటు కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నా మీద కోపం ఉంటే నా ఆడబిడ్డల మీద ఎందుకు చూపిస్తున్నారు

**-ఎన్ని కేసులు పెట్టిన జైలుకు పంపిన ప్రజల పక్షాన పోరాటం ఆపను**
**-కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ఆపిందో చెప్పాలి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయంలో 300 మంది లబ్ది దారులకు చెక్కుల పంపిణి**
**-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**



**చురకలు విలేఖరి వీణవంక నవంబర్ 18 :** కాంగ్రెస్ ప్రభుత్వానికి కోపం ఉంటే నా మీదే చూపించండి, నా ఆడబిడ్డల మీద కాదు అంటూ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. మంగళవారం హుజరాబాద్ క్యాంపు కార్యాలయంలో వీణవంక, జమ్మికుంట, ఇల్లందకుంట, మండలాల చెందిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని ఆడబిడ్డలకు చెక్కుల పంపిణీ చేయడానికి కూడా ప్రభుత్వం అడ్డు తగులుతుందని, మంత్రి కి చెప్పి చెక్కుల పంపిణీ చేయాలని చెప్పారని, దానిని తీవ్రంగా వ్యతిరేకించి గతంలోనే కోర్టు నుంచి తనకు అనుకూలంగా తీర్పు తెచ్చుకున్నానని గుర్తు చేశారు.. చెక్కులను ఆలస్యం చేసేందుకు చూశారని అన్నారు.ప్రభుత్వ కార్యక్రమానికి అధికారులను రానివ్వకుండా అజమాయిషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై నిలదీస్తే తనపై కేసులు పెడుతున్నారని, ఎన్ని కేసులు పెట్టిన చివరికి జైల్లో వేసిన ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే వరకు ప్రజల తరపున పోరాటం చేస్తానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం ఇస్తానని చెప్పి ఆడబిడ్డలను మోసం చేస్తున్నారని అన్నారు. కెసిఆర్ ఎన్నికల సమయంలోనే మోసపోతే గోసా పడతారు అని చెప్పిన విషయాన్ని మరోసారి గుర్తు చేశారు. ఆరు గ్యారంటీలు పక్కన పెడితే కెసిఆర్ హయాంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. అసలు కెసిఆర్ అమలు చేసిన చాలా పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు నిలుపుదల చేసిందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయని,ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నాటకాలు ఆడుతారని అన్నారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రైతు భరోసా డబ్బులు వేసి ఎన్నికలకు వెళ్తారని, ఏవైనా ఎన్నికలు వస్తేనే ప్రజలకు ఇవ్వాల్సిన పథకాలు ప్రభుత్వానికి గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టేలా తీర్పు నివ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలోఅధికారులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో పాటు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బిజెపిలో..వర్గ పోరు మధ్య నేడు బూత్ కమిటీల సమావేశం

**-హాజరుకానున్న కేంద్ర మంత్రి బండి సంజయ్**
**-ఫ్లెక్సీలో కనిపించని ఈటెల ఫోటో**





**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

హుజురాబాద్ పట్టణంలోని మధువని గార్డెన్ లో బుధవారం కరీంనగర్ జిల్లా స్థాయి బూత్ కమిటీ ఇన్చార్జిల సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, జిల్లా బిజెపి ముఖ్య నేతలు హాజరుకాను న్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యం లో ఈ సమావేశం నిర్వహిస్తున్నారు. సుమారు 2000 మంది కార్యకర్తలు నాయకులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సమావేశ ఏర్పాట్లు జరుగుతున్నాయి. అయితే ఈ సమావేశానికి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరవుతారా లేదా అన్నది తెలియడం లేదు. కేంద్ర మంత్రి బండి సంజయ్,మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మధ్య తీవ్ర స్థాయిలో కోల్డ్‌వార్ జరుగుతున్న విషయం తెలిసిందే.ఇరువురు పరోక్షంగా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటు న్నారు.తనకు రాష్ట్ర అధ్యక్ష పదవి రాకుండా బండి సంజయ్ అడ్డుపడ్డాడని అభిప్రాయం ఈటల మదిలో ఉన్నట్టుగా ప్రచారం ఉంది.భవిష్యత్తులో బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రాజెక్టు కావాలన్నది ఈటెల వ్యూహంగా తెలుస్తోంది.కాగా ఈటెలకు అడుగడుగు నా బండి అడ్డుపడుతున్నట్టు ప్రచారం ఉంది. ఇదిలా ఉంటే నియోజకవర్గంలో కార్యకర్తలు కూడా రెండు వర్గాలుగా విడిపోయారు. సీనియర్లంతా బండి వర్గంలో ఉండగా, గతంలో బి ఆర్ ఎస్ నుండి ఈటల వెంట కాషాయ పార్టీలో చేరిన వారు ఈటల వర్గంగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా పట్టు సాధించాలని రెండు వర్గాలు చూస్తున్నాయి. హుజురాబాద్ తన అడ్డా అని ఇప్పటికే ఈటెల బహిరంగంగా ప్రకటించారు. ఈటల స్పీడ్ కు అడ్డుకట్ట వేయాలని బండి సంజయ్ వర్గం భావిస్తోంది. బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి బండి సంజయ్ వర్గంలో ఉన్నారు. ఆయన ఈటల ఇక్కడ పర్యటించినా.. ఆ కార్యక్రమాలకు హాజరుకావడం లేదు. స్థానికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లలో ఈటెల ఫోటో లేకపోవడం దుమారం రేపుతోంది.. కాగా బుధవారం మధువని గార్డెన్ లో జరిగే సమావేశానికి ఈటల తో పాటు ఆయన వర్గం హాజరవుతుందా? వారికి ఆహ్వానం వెళ్ళిందా? అన్నది రాజకీయ వర్గాల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ఈ సమావేశం సజావుగా సాగుతుందా లేక.. ఈటెల బండి వర్గాల మధ్య ఏదైనా గొడవకు దారితీస్తుందా అనే చర్చ కూడా జరుగుతోంది. ఇదిలా ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి జోష్ చూపించినప్పటికీ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పూర్తిగా డీలా పడిపోయింది. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి క్యాడర్లో జోష్ నింపడానికి అత్యధిక స్థానాలు కైవసం చేసుకోవడానికి ఈ సమావేశంలో చర్చించనున్నట్టు సమాచారం. ఏది ఏమైనా బండి ఈటెల వర్గాల పోరు మధ్య బూత్ ఇన్చార్జిలా సమావేశం జరగడం ప్రాధాన్యత సంచరించుకుంది.

# పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని సన్మానించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ నవంబర్ 18 :** జమ్మికుంట మండలం పాపక్కపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పోరెడ్డి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేళ సత్పతి మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించి, అభినందించారు. పాపక్కపల్లి గ్రామంలో మైనర్ బాలికను వివాహం చేసుకున్న వారిపై పోక్సో కేసు నమోదయింది. ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా, చట్ట పరిధిలో వ్యవహరించిన పంచాయతీ కార్యదర్శులు కలెక్టర్ అభినందించారు. మైనర్ లకు పెళ్లి చేయడం చట్టరీత్యా నేరమనిబాల్యవివాహాలు తద్వారా ఎదురయ్యే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. మైనర్ బాలిక వివాహాన్ని సీరియస్ గా తీసుకొని ఆపివేసిన పంచాయతీ కార్యదర్శి పోరెడ్డి నరేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నరేందర్ రెడ్డిని పలువురు అభినందిస్తున్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత



**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 18 :** బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.బాల్య వివాహం గురించిన సమాచారం అందించి వివాహం జరగకుండా చూసిన జమ్మికుంట మండలం పాపక్కపల్లి పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సన్మానించారు.అదేవిధంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు గ్రామంలో బాల్య వివాహం గురించి తెలిసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించినప్పటికీ మరల వివాహం చేసేందుకు ప్రయత్నించడంతో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల అధికారులకు ఫిర్యాదు చేశారు. బాల్య వివాహం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని కోర్టు నుండి ఉత్తర్వులు జారీ అయ్యేలా చూశారు.వీరిద్దరిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మంగళవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వ సిబ్బంది, అధికారులపై ఉందని అన్నారు. కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ బాల్య వివాహాలు చేసేందుకు ప్రయత్నిస్తే సిడిపిఓ, సూపర్వైజర్, తహసిల్దార్, పంచాయతీ కార్యదర్శులు సంయుక్తంగా కేసు నమోదుకు ఫిర్యాదు చేయాలని అన్నారు. బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం ఎవరైనా 1098 హెల్ప్ లైన్‌కు తెలియజేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# మాదకద్రవ్యాల నియంత్రణ అందరి బాధ్యత



**-రాష్ట్ర మంత్రి అడ్లూరి**

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, నవంబర్ 18 :**

మాదక ద్రవ్యాల నియంత్రణ కు సమాజంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ గాంధీ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన మాదక ద్రవ్యాల నిర్మూల నపై నిర్వహించిన అవగాహన, ప్రతిజ్ఞ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత జీవితా లను నాశనం చేస్తున్న మాదక ద్రవ్యాలపై సమాజం అంతా కలసి పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు.పాఠశాలలు, కళాశాలలు ,గ్రామాలు,పట్టణాల స్థాయిలో మాదక ద్రవ్యా ల నిర్మూలన కోసం అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడిఉందన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి యువత,అధికారులు,మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటామ ని,వాటి వ్యాప్తిని అరికట్టేందుకు సమాజంలో చైతన్యం తీసుకొ చ్చేందుకు తమవంతు కృషిచే స్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్య క్రమంలో అధికారులు, ప్రజాప్రతి నిధులు,విద్యార్థులు పెద్దసంఖ్య లో పాల్గొన్నారు.

